జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## స్టేట్ రౌండప్
STATE ROUNDUP

సోమవారం | 11 | ఆగస్టు | 2025 | పేజీలు: 09

# అర్హులైన ప్రతి ఒక్కరు ఇందిరమ్మ ఇండ్లకు దరఖాస్తు చేసుకోవాలి

### రెండవ విడతలో ఇందిరమ్మ ఇండ్లకు మరోసారి దరఖాస్తుకు అవకాశం

### బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శరత్ చంద్ర



రాజేంద్రనగర్, ఆగష్టు 10 (ప్రజా జ్యోతి) అర్హులైన ప్రతి ఒక్కరు ఇందిరమ్మ ఇండ్లకు దరఖాస్తు చేసుకోవాలని బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శరత్ చంద్ర పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద ఇండ్లు లేని నిరుపేదలకు మళ్ళీ రెండో విడత దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించిందన్నారు. ఈ అవకాశాన్ని బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో నివసించే అర్హత కలిగిన నిరుపేదలు ..మిగతా 2లో



# బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

### మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి

### నార్సింగి మున్సిపాలిటీ బిఆర్ఎస్ మైనార్టీ సెల్ అధ్యక్షుడిగా సయ్యద్ ముస్తఫా నియామకం

### నియామక పత్రం అందజేసిన మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి,నాయకులు కార్తీక్ రెడ్డి



**రాజేంద్రనగర్, ఆగష్టు 10 (ప్రజా జ్యోతి):** బిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పిలుపునిచ్చారు. రాజేంద్ర నగర్ నియోజకవర్గం నార్సింగి మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ మైనార్టీ సెల్ కమిటీని ఆదివారం మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, రాజేంద్రనగర్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇన్చార్జి కార్తీక్ రెడ్డి ..మిగతా 2లో

# 20లక్షలతో భూగర్భ డ్రైనేజీ పనులు ప్రారంభం



తిరుమలగిరి/సికింద్రాబాద్ ఆగష్టు 10 (ప్రజాజ్యోతి) కంటోన్మెంట్ బోర్డు పరిధిలోని 6వ వార్డు రాంగోపాల్ ఎంక్లేవ్ లో 20లక్షల బోర్డు నిధులతో భూగర్భ డ్రైనేజీ నిర్మాణ పనులను కంటోన్మెంట్ బోర్డు సివీలియన్ నామినేటెడ్ సభ్యురాలు బానుక నర్మద ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతు ఎన్నో సంవత్సరాలనుండి స్థానిక కాలనీవాసులు ఎదురుచూస్తున్న డ్రైనేజీ పైప్‌లైన్ నిర్మాణం పనులు ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు.తాను బోర్డు ఉపాధ్యక్షులుగా ఉన్న సమయంలో ఛేసిన అభివృద్ధి తప్ప ఎలాంటి పనులు జరగలేదన్నారు.రాబోయే రోజుల్లో మల్కాజ్గిరి ఎంపి ఈటెల రాజేందర్ సహకారంతో పలు అభివృద్ధి పనులు ఛేపట్టడానికి ప్రణాళికలు సిద్ధం ఛేస్తున్నామని తెలిపారు.అనంతరం కాలనీ ప్రసిడెంట్,జనరల్ సెక్రెటరీ మానయ్య,శ్రీధర్ రెడ్డి లు మాట్లాడుతు ..మిగతా 2లో

# మంత్రి అధికారిక కాన్వాయ్ వాహనానికి పూజలు



**తిరుమలగిరి/సికింద్రాబాద్ ఆగష్టు 10 (ప్రజా జ్యోతి):** ఎంతో ప్రసిద్ధి చెందిన సికింద్రాబాద్ తాడ్ బంద్ హనుమాన్ దేవాలయంలో ఎస్సి,ఎస్టి,మైనారిటీ సంక్షేమశాఖ మైనారిటీల సంక్షేమం, వికలాంగులు, సీనియర్ పౌరులు సాధికారత శాఖల మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ఆదివారం ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఆయనకు కేటాయించిన నూతన కాన్వాయ్ వాహనంతో పాటు మరికొన్ని వాహనాలకు ప్రసిద్ధి తాడ్ బంధ్ దేవాలయంలో పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఆయనకు పూర్ణకుంభంతో స్వాగతం ..మిగతా 2లో

# పేదోడికి అండగా సీఎం రిలీఫ్ ఫండ్

### ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేసిన

### మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి



**మహేశ్వరం, ఆగస్టు 10,(ప్రజా జ్యోతి):** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రికార్డు స్థాయిలో సీఎం రిలీఫ్ ఫండ్స్ ఇచ్చామని మహేశ్వరం నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. అనారోగ్యంతో ఆస్పత్రి పాలైన వారికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ..మిగతా 2లో

## 20లక్షలతో భూగర్భ డ్రైనేజీ పనులు ప్రారంభం



**మొదటి పేజీ తరువాయి...**

బోర్డు సభ్యురాలిని కలిసి తమ కాలనీ సమస్యలను వివరించగా వెంటనే స్పదించి ప్రజల సమస్యలు పరిష్కరించడంలో మందుంటామని,కాలనీ డ్రైనేజీ పనులను పూర్తి చేసి,అనంతరం రోడ్ల నిర్మాణం చేపడతామని తెలియజేసారని అన్నారు.అదేవిదంగా గతంలో ఆమె హయాంలోనే కాలనీలో డ్రైనేజీ,తారు రోడ్డు,బిటి రోడ్డు,మంచినీటి పైపులైను పనులు జరిగాయని,మళ్ళీ నామినేటెడ్ సభ్యురాలుగా అభివృద్ధి పనులు ఛేపట్టడం అభినందనీయమని అన్నారు.కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు ప్రతీక్ జైన్,సీనియర్ నాయకులు బాణాల శ్రీనివాస్ రెడ్డి,కాలనీ వాసులు రమేష్ రెడ్డి,సుకుమార్,శ్రీధర్,ప్రసాద్,శారద,రాజకన్య,గడియ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరు ఇందిరమ్మ ఇండ్లకు దరఖాస్తు చేసుకోవాలి



**మొదటి పేజీ తరువాయి...**

సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ పథకం కింద ఎంపికైన లబ్ధిదారులకు ఇండ్ల నిర్మాణానికి దశలవారీగా ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందన్నారు.

బేస్మెంట్ స్థాయిలో లక్ష రూపాయలు, వాల్, రూఫ్ స్థాయిలో లక్ష రూపాయలు, పై కప్పు స్లాబ్ వేసిన అనంతరం రెండు లక్షలు, ఇల్లు నిర్మాణం పూర్తయి పెయింటింగ్ వేసిన అనంతరం లక్ష రూపాయలు చెల్లించడం జరుగుతుందన్నారు. మొత్తం ఈ పథకం కింద ఐదు లక్షలు లబ్ధిదారునికి చేరుతుందన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తు కొరకు కావలసిన పత్రాలు ఆధార్ కార్డు జిరాక్స్, ప్లాట్ కు సంబంధించిన డాక్యుమెంట్ జిరాక్స్, ఆస్తి పన్ను చెల్లించిన రసీదు, కరెంటు బిల్లు, ఆదాయ ధ్రువీకరణ పత్రం, రేషన్ కార్డు జిరాక్స్ పైన తెలిపిన పత్రాలు జతపరిచి బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని కమి

## మంత్రి అధికారిక కాన్వాయ్ వాహనానికి పూజలు



**మొదటి పేజీ తరువాయి...**

పలికి తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఎంతో మహిమ కలిగిన దేవాలయంలో తన అధికారిక వాహనానికి పూజలు చేయించడం సంతోషం కలిగించిందని అన్నారు.అయితే తనకు మంత్రి పదవి వచ్చిన నాటి నుండి ప్రభుత్వం కేటాయించిన కాన్వాయ్ వాహనానికి పూజలు చేయడానికి సరైన ముహూర్తం లేనందువల్లనే ఆదివారం పూజలు చేయించినట్లు తెలిపారు.



# బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

**మొదటి పేజీ తరువాయి...**

సమక్షంలో నార్సింగ్ మున్సిపాలిటీ మైనార్టీ సెల్ అధ్యక్షుడిగా సయ్యద్ ముస్తఫా, ఉపాధ్యక్షులుగా గులాబ్ అసత్, సత్తార్ ఖాన్ లను ఏకగ్రీవంగా ఎన్నుకొని వారికి నియామక పత్రం అందజేశారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ రాజేంద్రనగర్ నియోజకవర్గం లో పార్టీని మరింత బలోపేతం చేయాలని ఎప్పుడు ఎన్నికలు జరిగినా టిఆర్ఎస్ పార్టీ జెండా ఎగిరే విధంగా కృషి చేయాలన్నారు. ప్రతి ఒక్కరు పార్టీ బలోపేతానికి పాటుపడాలన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న ప్రజావ్యతిరేక కార్యక్రమాలను ప్రజలకు వివరించి చైతన్యం చేయాలన్నారు.

ఈ కార్యక్రమంలో నార్సింగి మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి, నాయకులు ముత్యాలు, ముజాయుద్దీన్, మహమ్మద్, మల్లేష్, యాదగిరి, నరసింహ, గణేష్ ముదిరాజ్, గణేష్ రెడ్డి, మైపాల్, ఇమ్రాన్,



రియాజ్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పేదోడికి అండగా సీఎం రిలీఫ్ ఫండ్

**మొదటి పేజీ తరువాయి...**

అండగా నిలుస్తుందని కొనియాడారు.తుక్కుగూడ కాంగ్రెస్ కార్యాలయంలో అమీర్పేట గ్రామానికి చెందిన డప్పు భాగ్యమ్మ, ఎర్ర తొంట హరికృష్ణ (మున్నా) కు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను కేఎల్ఆర్ అందజేశారు.

ఈ సందర్భంగా కేఎల్ఆర్ మాట్లాడుతూ పేదలకు ఆరోగ్యశ్రీ ద్వారా ఉచితంగా కార్పొరేట్ వైద్యం అందించటం జరుగుతుందన్నారు.

ఆరోగ్యశ్రీ లేని వారికి చికిత్స అనంతరం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా కొంత ఆర్థిక ఉపశమనం కల్పిస్తున్నామని లక్ష్మారెడ్డి అన్నారు.తుక్కుగూడ కార్యాలయంలో ప్రత్యేక డెస్క్ పెట్టి సీఎంఆర్ఎఫ్ లను పార్టీలకు అతీతంగా మానవతాధృక్పథంతో అందరికీ అందేలా చేస్తున్నామని కిచ్చెన్న లక్ష్మారెడ్డి గారు అన్నారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్ యాదయ్య, మాజీ ఎంపిటిసి కుమారి రాయప్ప, పెద్ద కురుమ పెద్దలు కడల సామయ్య, ఇమ్మడి పాండయ్య,మాజీవాడు సభ్యులు సాంబ మల్లేష్, గ్రామ ఇంద్రమ్మ కమిటీ మెంబర్లు కడల భాస్కరు,



మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షులు ఎర్ర చంద్రమోహన్, జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ చైర్మన్ గోల్కొండ శ్రీనివాస్, సిహెచ్ బాలు, డప్పు రాజు, తదితరులు పాల్గొన్నారు.

# రైతు బీమాకు దరఖాస్తు చేసుకోండి

**మండల వ్యవసాయ అధికారి అనిత**




**బషీరాబాద్ ఆగస్టు10 ప్రజా జ్యోతి** కొత్తగా పట్టా పాస్ బుక్కులు వచ్చిన రైతులు రైతు బీమా దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారి అనిత తెలిపారు ఒక ప్రకటనలో మాట్లాడుతూ18 నుండి 59, సంవత్సరాలు ఉండాలి1966 ఆగస్టు14నుండి14 ఆగస్టు2007, మధ్య జన్మించి ఉండాలి, 05 జూన్ 2025 కొత్త పాస్ బుక్ ఉన్నవారు సంబంధిత రైతు స్వయంగా వచ్చి దరఖాస్తు చేసుకోవాలని కుటుంబ సభ్యులు సమర్పించిన దరఖాస్తులు అంగీకరించబడవు, ఇంతకుముందు రైతు బీమా చేసుకొని ఉండి కూడా ఏదైనా మార్పులు ఉంటే అనగా నామిని మార్పు కోసం కూడా దరఖాస్తు చేసుకోవచ్చు, పుట్టిన తేదీ రైతు బీమా లో పేర్లు తప్పుగా ఉన్న ఇంతకు ముందు నమోదు చేసుకున్న రైతులు మరి ఏదైనా మార్పులు చేర్పులు చేయడానికి దరఖాస్తు చేసుకోవచ్చు, భీమకు జత చేయవలసిన పత్రాలు దరఖాస్తు ఫారం, పూర్తి వివరాలతో స్పష్టంగా నింపాలి, రైతు ఆధార్ కార్డు జిరాక్స్, రైతు బీమా పాసుబుక్ జిరాక్స్ తహసిల్దార్ డిజిటల్ సంతకం అయినా డిఎస్ పేపర్, నామిని ఆధార్ కార్డు జిరాక్స్ గతంలో భూమి ఉండి రైతు బీమా దరఖాస్తు చేసుకోని వాళ్ళు కూడా దరఖాస్తు ఇప్పుడు చేసుకోవచ్చు దరఖాస్తు ఇవ్వవలసిన చివరి తేదీ 12. ఆగస్టు 2025 మీ అప్లికేషన్ ఫారం మీ గ్రామాలకు సంబంధించిన క్లస్టర్ ఏఈఓకుఇవ్వాలి, జీవన్గి క్లస్టర్ సంబంధించిన దరఖాస్తులుఏఈఓ నవీన్ కు అందజేయాలి,లేదా బషీరాబాద్ మండల వ్యవసాయ అధికారి కార్యాలయం (రైతు వేదిక)లో ఇవ్వాలిఅని బషీరాబాద్ మండల వ్యవసాయ అధికారి అనిత తెలిపారు.

# కాలం చెల్లిన ప్రభుత్వ కార్యాలయాలు

**పెచ్చులూడుతున్న వైనం**

**ప్రమాదం జరిగితే కానీ పాటించుకోరా!**

**కార్యాలయంలోకి అడుగుపెట్టిన అందరూ పైకి చూడాల్సిందే**





**తాండూర్ ఆగస్టు 10 ప్రజా జ్యోతి :** ప్రభుత్వానికి ఆదాయాన్ని సమకూర్చే కార్యాలయం శిథిల వస్తస్థితికి చేరుకుంది. గత 36 ఏళ్ల క్రితం నిర్మించిన తాహసిల్దార్ కార్యాలయం లోపల భాగంలోని పై పెచ్చులు ఊడిపడుతూ ప్రమాదకరంగా మారింది. ఎప్పుడు రిజిస్ట్రేషన్ ల కోసం రైతులు,ప్రజలు, విద్యార్థులు వివిధ రకాల పనుల కోసం కార్యాలయానికి వస్తుంటారు. కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న అధికారులకు కూడ భయం పుట్టించే విధంగా పైపెచ్చులు ఊడి పడుతూ ఎప్పుడూ ఎవరిపైన సిమెంటు పెచ్చులూడి పడతాయో అనే భయంతో కాలం వెల్లదీస్తున్నట్లు కనిపిస్తుంది. అవసరం లేని చోట్ల లక్షలాది రూపాయలు వెచ్చించి భవనాలు నిర్మిస్తారు కానీ ప్రజలతో రద్దీగా ఉండే ఈ కార్యాలయాలను మాత్రం పట్టించుకోరా అంటూ ప్రజా ప్రతినిధులు పాలకులను ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అదే ప్రాంగణంలోని వెటర్నరీ ఆసుపత్రి పూర్తిగా కూలిపోయే స్థితికి చేరుకుంది. వివిధ రకాల పశువులను తీసుకువచ్చే రైతులు ప్రజలు భయంతో ఆ కార్యాలయంలోకి అడుగుపెట్టే సన్నివేశాలు కనిపిస్తున్నాయి. ఏది ఏమైనా ప్రమాదం జరిగితే కానీ ఉన్నతాధికారులు స్పందించారంటూ విమర్శలు వినిపిస్తున్నాయి.

# దేవుని మహిమలోకి పిలవబడ్డ బ్రదర్ దేవదాస్



**వికారాబాద్ ఆగస్టు 10 ప్రజా జ్యోతి** గత కొన్ని సంవత్సరాల కిందట దేవునిమహిమ లోకి పిలవబడిన తన భార్య నిన్నటి దినాన బ్రదర్ దేవదాస్ దేవుని మహిమ లోకి లోకి పిలవబడిన బ్రదర్ దేవదాస్ కర్ణాటక నుండి బతుకుజరు కోసం దేవుని యందు విశ్వాసముంచి గప్ చుప్ బండి నడిపిస్తూ దేవుని చిత్త ప్రకారము ఆయన ఆయన గప్పుబ్బన్ను అమ్ముకుంటూ దేవునికి విశ్వాసం ఉంచి జీవనం నడిపిస్తూ ఉండేవాడు ఆయనకు ఇద్దరు కొడుకులు ఒక కూతురు ఉన్నారు అనుకోకుండా అకస్మతంగా గుండెపోటు రావడం వలన ఆయన సీయోను ప్రార్థన మందిర ఆవరణంలో ఆయనకు రావడం వలన ఆయనను ఆకస్మాత్తుగా హాస్పిటల్ లోకి తీసుకు వెళ్ళడం జరిగింది తీసుకెళ్లే కొద్దిసేపటికి ఆయన మరణించాడు అని చెప్పడం జరిగింది సీయోను ప్రార్థన మందిర దైవ సేవకుడు విశ్వాసులు కు సీయోను ప్రార్థన మందిరంలో ఉన్న ప్రతి ఒక్కరికి ఆయన మరణము బాధాకరమని సంఘస్తులు విశ్వాసులు ఇలాంటి విశ్వాసంని కోల్పోయామని భావించారు దేవుని చిత్తము ఎప్పుడు ఎవరికి ఏం జరుగుతుందో అని వారు దేవుని ప్రార్థనలతో పాటలతో వాక్యంతో పాడుకుంటూ భూస్థాపన కార్యక్రమం జరిపారు భూస్తాపురం కార్యక్రమం బ్రదర్ దైవ సేవకుడు పీటర్ అన్న సంఘ పెద్దలు ప్రార్థన మందిరంలో నుండి పాటలతో వాక్యంతో ప్రారంభిస్తున్న ఆధ్వర్యంలో ఆయన సాక్షాలతో వికారాబాద్ లో బుస్తాపురం కార్యక్రమం చేయడం జరిగింది

## హార్డ్వేర్ షాపును ప్రారంభించిన మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాజగుప్త,



**ధారూర్ ఆగస్ట్ 10(ప్రజా జ్యోతి )** ఆదివారం నాడు పరిగి పట్టణంలో మండల పరిధిలోని మోమిన్ కుర్దు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు సుధాకర్ రెడ్డి,హార్డ్వేర్ షాప్ ప్రారంభోత్సవా కార్యక్రమానికి మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాజుగుప్త,పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులు రైతు బీమా కోసం దరఖాస్తులు చేసుకోవాలి.

**కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎండి,యునుస్ఇబ్రహీం,**



**ధారూర్ ఆగస్ట్ 10(ప్రజా జ్యోతి )** మండలంలోని గ్రామాలకు చెందిన కొత్తగా పాస్ బుక్కులు పొందిన రైతులు రైతు బీమా కోసం దరఖాస్తు చేసుకోవాలని క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారులకు గానీ నేరుగా మండల రైతు వేదిక కార్యాలయంలో సంప్రదించాలని అయన అన్నారు.రైతు బీమా కావాల్సిన పత్రాలుఇవే..!దరఖాస్తు ఫారం,రైతు పట్టాదారు పాస్ బుక్,లేదా జిరాక్స్, తాహసిల్దార్ గారితో డిజిటల్ సంతకం అయిన డిఎస్ పేపర్, రైతు ఆధార్ కార్డు జిరాక్స్,నామిని ఆధార్ కార్డు,14 ఆగస్ట్ 1966 నుండి 14 ఆగస్ట్ 2007 మధ్యలో జన్మించిన రైతులు మాత్రమే రైతు భీమాకు దరఖాస్తు చేసుకోవాలని ఆధార్ కార్డులో 18 సంవత్సరాల నుండి 59 సంవత్సరాలు వయసు ఉన్న రైతులు అందరూ భీమా కోసం దరఖాస్తు చేసుకోవాలని రైతులను కోరారు.

## ఘనంగా రాఖీ పౌర్ణమి





**మోమిన్ పేట్ ఆగస్టు 10 ప్రజా జ్యోతి** మోమిన్ పేట్ మండలం లో ఘనంగా రాఖీ పౌర్ణమి వేడుకలు జరిగాయి అన్న, చెల్లెలు మరియు అక్క, తమ్ముళ్ల మధ్య ప్రేమకు మరియు నమ్మకానికి ప్రతీక అయినటువంటి రక్షాబంధన్ సందర్భంగా తమ సోదరుడికి రాఖీ కట్టిన చిన్నారులు.

## సాయి చంద్ మౌర్య జ్ఞాపకాలను నెమరువేసుకున్న నాయకులు



**కొడంగల్ ఆగస్టు 10 ప్రజా జ్యోతి న్యూస్ :** ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి జేఏసీ నాయకులు,కవి, గాయకులు, తెలంగాణ ఉద్యమ కళాకారుడు,ఉద్యమ సహకరుడు, బహుజన ఉద్యమకారుడు కీర్తిశేషులు మాజీ గిడ్డంగుల శాఖ కార్పొరేషన్ చైర్మన్ వేద సాయి చంద్ మౌర్య గారి స్వగ్రామం అమరచింతలో వారి విగ్రహాన్ని సందర్శించి వారితో కలిసి నడిచిన జ్ఞాపకాలు గుర్తు చేసుకోని వారి మరణం యావత్ తెలంగాణ ప్రజానీకానికి తీరని లోటు అని నాయకులు నెమరు వేసుకొని మాట్లాడడం జరిగిందని నాయకులు తెలిపారు . . ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు ఎరన్ పల్లి శ్రీనివాస్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి గంటి సురేష్ కుమార్, జన విజ్ఞాన వేదిక జిల్లా కార్యదర్శి వెంకట్రాంరెడ్డి, కవి, రచయిత మాసాని వెంకటయ్య, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చందానగర్‌లో హొప్ ఫౌండేషన్ 10 వ వార్షికోత్సవ వేడుకలు

**హొప్ ఫౌండేషన్ అధ్యక్షులు కొండ విజయ్ కుమార్**



**శేరిలింగంపల్లి,ఆగస్టు 10 (ప్రజాజ్యోతి):** హొప్ ఫౌండేషన్ 10 వార్షికోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు.కార్యక్రమంలో భాగంగా స్థానికంగా టిఫిన్ బాక్స్, టిఫిన్ బ్యాగ్స్ ని అందచేయడం జరిగింది. అనంతరం హొప్ సభ్యులతో కలిసి కేక్ కట్ చేయడం జరిగింది. ప్రజలకు ఎంతో కొంత సేవ చేయాలని ఆలోచనతో హొప్ ఫౌండేషన్ ఏర్పాటు చేసి 10 వసంతాలు పూర్తయింది ని కొండ విజయ్ కుమార్ పేర్కొన్నారు. తమ ఫౌండేషన్ సేవలను రానున్న రోజుల్లో మరింత విస్తృతం చేయనున్నట్లు కొండ విజయ్ కుమార్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఫౌం డేషన్ సభ్యులు అపర్ణ, సందీప్ లయన్స్ సభ్యులు మహి పాల్ రెడ్డి, గాలి కృష్ణ, మధు సుధాన్ రెడ్డి, భీమ్ రావు,మారం వెంకట్,నూకల సందీప్,బర్క మల్లేష్ యాదవ్,విజయ్ భాస్కర్, విష్ణు మూర్తి,అవేజ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సత్యసాయి గ్రామోత్సవం సంబరాలను

# ఘనంగా నిర్వహిద్దాం

**ధారూర్ ఆగస్ట్ 10(ప్రజా జ్యోతి )** గ్రామ సేవయే రామసేవ అని చాటి చెప్పిన భగవాన్ శ్రీ సత్యసాయి బాబా వారి శతవర్ష జన్మదిన వేడుకల సందర్భంగా తెలంగాణ వ్యాప్తంగా నిర్వహిం చబోయే శ్రీ సత్యసాయి గ్రామోత్సవం కార్యక్ర మాలను ఎన్నుకున్న గ్రామాలలో విజయవంతం చేయాలని శ్రీ సత్యసాయి సేవా సంస్థలు ,తెలం గాణ,రాష్ట్ర మెడికల్ సమన్వయ కర్త శ్రీ భాస్కర్





రావు అన్నారు. ఆదివారం నాడు కేరెల్లిలోని శ్రీ సత్య సాయి గ్రామీణ సార్వజనిక కేంద్రం యొక్క 25 వ వార్షికోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ తెలంగాణ వ్యాప్తంగా 306 గ్రామాలలో ఆగస్టు 23 మరియు 24 తేదీలలో శ్రీ సత్యసాయి గ్రామ ఆనందోత్సవ సంబరాలను ఎన్నుకున్న గ్రామాలలో విజయవంతం చేయాలని సేవాదళ్ సభ్యులకు సూచించారు.శ్రీ సత్యసాయి సేవా సంస్థల జిల్లా అధ్యక్షులు శ్రీ జగదీశ్వర్ సింగ్ ఠాకూర్ మాట్లాడుతూ....శ్రీ సత్యసాయి గ్రామీణ సార్వజనిక కేంద్రం యొక్క సేవలు చుట్టుపక్కల అనేక గ్రామాలకు విస్తరించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో గత సంవత్సరం జరిగిన కార్యక్రమాల వివరాలను ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం ప్రేమ్ కుమార్,వివరించారు.వచ్చే సంవత్సరానికి అనగా (2025-2026)కి సంబంధించి కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది .సలహాదా రుల 1.శ్రీ జగదీశ్వర్ సింగ్ ఠాకూర్,2.శ్రీ ఎస్ వెంకట్ రెడ్డి,3.శ్రీ కే నరసింహారెడ్డి, అధ్యక్షులు శ్రీ బి,రఘునందన్,ఉపాధ్యక్షులు శ్రీ టి,మహేందర్ రావు,ప్రధాన కార్యదర్శి

శ్రీ ఎం,ప్రేమ్ కుమార్,సహాయ కార్యదర్శులుశ్రీ పి.విజయ సాయిశ్రీ జి.గౌరీ శంకర్ కోశాధికారి శ్రీ కె, వెంకటరామిరెడ్డి,యువ సమన్వయ కర్తలుశ్రీ బి,శ్రీకాంత్ రెడ్డి,శ్రీ వై వేణు గోపాల్,సభ్యులు గా అన్ని సమితిలో కన్వీనర్లను ఎన్నుకోవడం జరిగింది.ఈ మధ్య కాలంలోనే ప్రభుత్వ ఉద్యోగం సాధించిన సేవాదళ్ సభ్యులను అభినందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సలహాదారులు శ్రీ,వెంకట రెడ్డి,శ్రీ అనంత్ రెడ్డి,కేంద్రం అధ్యక్షులు రఘునందన్, ఉపాధ్యక్షులు శ్రీటి,మహేందర్ రావు,సహాయ కార్యదర్శి శ్రీ పి,విజయసాయి,కోశాధికారి శ్రీ వెంకట్రావి ంరెడ్డి,సమితి కన్వీనర్లు శ్రీ రామకృష్ణారెడ్డి,శ్రీ సత్యనారాయణ గౌడ్,శ్రీ నాగరాజు,జిల్లా యువ సమన్వయకర్త శ్రీ బసవేశ్వర సేవాదళ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రాఖీ పండుగ.. మనసును తాకే ఈ మాటలు విషెస్ చెప్పండి

**ఘనంగా రక్షబంధన్ వేడుకలు**



**యాలల్ ఆగస్టు 10 ప్రజా జ్యోతి** రక్షబంధన్ అనేది ప్రేమను ప్రతిభమించే పండుగ రోజున సోదరీ తన ప్రియమైన సోదరీ చేతికి రాఖి కదుతుంది ఈసారి ఆగస్టు 10 రక్షాబంధన్ జరుపుకుంటున్నారు,ఈ పవిత్రమైన రోజున మీ సోదరి సోదరులకి రాఖీ పండుగ శుభాకాంక్షలు కలిసి పుట్టిన వారు మాత్రమే అన్న చెల్లెలు కాదు ఆప్యాయంగా అన్న చెల్లి అనిపించుకునే ప్రతి ఒక్కరు అన్న చెల్లెలు నా సోదర సోదరీమణులందరికీ హ్యాపీ రక్షా బంధన్ సుఖ దుఖాలను పంచుకోవడానికి ఒక సోదరి ఉండాలి నీకు ఎన్ని కష్టాలు ఏదైనా నేను నీకు అండగా ఉంటాను అని ధైర్యం చెప్పడానికి ఒక సోదరి ఉండాలి నీలాంటి చెల్లి ఉండటం నా అదృష్టం నా ప్రతి తమ సోదరుల చేతులకు రాఖీ కట్టి ఎల్లప్పుడూ ఒకరికొకరు అండగా ఉంటామని చెప్పగానే చెప్తారు కొంతమంది సోదరులు సోదరీమణులు ఏదో ఒక కారణం చేత ఒకరికొకరు దూరంగా ఉండవచ్చు దీని కారణంగా ఒక మొబైల్ ఫోన్ ద్వారా కనెక్ట్ అయి ఉంటారు రక్షబంధన్ అనేది సోదరులు మరియు సోదరుల మధ్య విడదీయరాని ప్రేమకు సింహం ఈ రాఖీ ప్రత్యేక సందర్భంగా శుభాకాంక్షలు మీ సోదరుడు సోదరుని సంతోష పెట్టండ

## పేదల పాలిట ముఖ్యమంత్రి సహాయనిధి సంజీవని

**తుక్కుగూడ కార్యాలయంలో 45 చెక్కుల పంపిణీ చేసిన మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి**



**మహేశ్వరం, ఆగస్టు 10,(ప్రజా జ్యోతి)** పేదలకు కార్పొరేట్ వైద్యం అందించే లక్ష్యంతో ఆరోగ్యశ్రీని నాటి వైఎస్ ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొచ్చింది.అదే వైద్య సేవలను నేటి తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగిస్తూ చికిత్సకు అయ్యే ఖర్చులను రూ.10 లక్షలకు పెంచిందని మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు.అత్యవసర ఆరోగ్య చికిత్సలు చేయించుకున్నమధ్య, పేద తరగతికి సీఎం రిలీఫ్ ఫండ్ ఓ వరంగా మారింది. మహేశ్వరం నియోజకవర్గంలో ఇవాళ 45 చెక్కులను రోగులు, వారి కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ నేతల సమక్షంలో ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అందజేశారు.ఆరోగ్యం బాగు చేసుకునేందుకు అనేక మంది పేదలు ఉన్న ఆస్తులు, బంగారం అమ్ముకోవటం, తనఖా పెట్టడం లాంటి పనులు చేస్తున్నారని కేఎల్ఆర్ ఆవేదన వ్యక్తం చేశారు.

ప్రభుత్వం అందించే ముఖ్యమంత్రి సహాయ నిధి డబ్బులు రోగులకు కొంత ఉపసమనం కలిస్తుందని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. జబ్బు బారిన పడి ఇంటికి వచ్చిన రోగుల కుటుంబాల్లో సీఎంఆర్ఎఫ్ సాంత్వన చేకూర్చుతుందని లబ్ధిదారులు, రోగుల కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. వైద్య సేవలకు అందించే సీఎంఆర్ఎఫ్ అప్లై చేసేందుకు ప్రత్యేక విభాగం ఏర్పాటు చేసిన కిచ్చెన్నగారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ శ్రేణులు, మహిళా, యూత్ వింగ్ నాయకులు పాల్గొన్నారు.

# జననేత దేవర వెంకట్ రెడ్డి

# జన్మదిన వేడుకలు

### ప్రభుత్వ పాఠశాల మౌలిక సదుపాయాలు రోడ్డు నిర్మాణం కోసం డివిఆర్ లక్ష విరాళం

### అభిమాన నాయకుని పుట్టినరోజున కథల పుస్తకాలు, దుప్పట్లు పంపిణీ





**చేవెళ్ల ఆగస్టు 10(ప్రజా జ్యోతి):** చేవెళ్ల శ్రీమంతుడు ప్రజా నాయకుడు సేవకుడు చేవెళ్ల పిఎసిఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. పిఎసిఎస్ చైర్మన్ పుట్టినరోజు సందర్భంగా పర్యావరణ పరిరక్షణ అవార్డు గ్రహీత సామాజికవేత రామకృష్ణ సహకారంతో గాంధీ ఆసుపత్రి సౌజన్యంతో ఉచిత మెగా రక్తదాన శిబిరం బీర్ల గణేష్ ఉదయ మోహన్ రెడ్డిల ఆధ్వర్యంలో నిర్వహించారు. రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభించింది. 65 మంది స్వచ్ఛందంగా రక్తదానం చేశారు.

**పుట్టినరోజు సందర్భంగా లక్ష విరాళం**

చేవెళ్ల బాలికల జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాల కోసం పాఠశాల ముందు రోడ్డు ఏర్పాటుకు రెడ్డి శెట్టి శ్రీనివాస్ పర్యవేక్షణలో ప్రభుత్వ పాఠశాల 1990 ఏడవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు చిన్నారెడ్డి కనక మామిడి తిరుపతిరెడ్డి దేవర వెంకట్ రెడ్డి అమరే ందర్ యాదవ్ మల్గారి లక్ష్మారెడ్డి గడ్డం దయానంద్ సభ్యులు ఐదు లక్షలు విరాళం అందజేయగా డివిఆర్ తన పుట్టినరోజు సందర్భంగా అదనంగా లక్ష రూపాయలు విరాళం అందజేశారు.


అభిమాన నాయకుడి పుట్టినరోజు సందర్భంగా బాలికల ఉన్నత పాఠశాల బాలుర పాఠశాల కస్తూర్బా బాలికల వసతి గృహంలో మైనార్టీ నాయకులు ఖదీర్ పాషా, సయ్యద్ ఫరుక్ కథల పుస్తకాలను డివిఆర్ చేతిలో మీదుగా పంపిణీ చేశారు. అలాగే మైనార్టీ పట్టణ అధ్యక్షుడు అబ్దుల్ అజిత్ (లియాకత్) కస్తూర్బా వసతి గృహంలో విద్యార్థినీలకు దుప్పట్లు పంపిణీ చేశారు. తనపై అభిమానంతో సేవా కార్యక్రమాలు చేపట్టిన ప్రతి ఒక్కరికి డివిఆర్ ధన్యవాదాలు తెలిపారు. పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మధుసూదన్ గుప్తా, మాజీ జడ్పిటిసి కాలె శ్రీకాంత్, అత్తెలి రవీంద్ర రెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ పైండ్ల మధుసూదన్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్ యాదవ్, సుశాంత్, మైనార్టీ నాయకులు హలీం, రషీద్, రఫిక్, ఖదీర్, సిపిఐ కాలనీ వాసులు మహేష్ బాబు, భాను, మదన్, గుత్తి మల్లేష్, మల్లారెడ్డి, రాజీ రెడ్డి, కార్తీక్ రెడ్డి, నరేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు అభిమానులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బిసెప్ సీమోన్‌ను సన్మానించిన బెన్‌హార్ ఏసుదాస్



**బషీరాబాద్ ఆగస్టు 10 ప్రజా జ్యోతి** నూతనంగా ఎన్నికైన ఎంసీఐ బిసెప్ సిమోన్ వికారాబాద్ జిల్లా తాండూర్ పట్టణ కేంద్రం విలేమున్ ప్రాంగణంలో నూతనంగానిర్మిస్తున్న చర్చిలో శనివారం రోజు డీఎస్ జనార్ధన్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు సమావేశం నిర్వహించారు ఈ సందర్భంలో నూతనంగా ఎన్నికై తాండూర్ కు వచ్చేసిన సందర్భంగా బిసెప్ ను జీవన్గి గ్రామానికి చెందిన ఎనుముల బెన్ హర్, కిష్టాపురం ఏసుదాస్ శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తాండూర్ మెథడిస్ట్, వివిధ గ్రామాల మెదడిస్ట్ సంఘస్తులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రావణమాస బోనాల సందర్భంగా ప్రత్యేక పూజలు




**తిరుమలగిరి/సికింద్రాబాద్ ఆగస్టు 10 (ప్రజాజ్యోతి)** శ్రావణమాస బోనాల జాతర సందర్భంగా కంటోన్మెంట్ 3వ వార్డు కార□నా మహంకాళి ఆలయం,మడ్ ఫోర్ట్ ముత్యాలమ్మ ఆలయం,7వ వార్డు ఆర్ టి సి కాలనీ,లాలమియా బస్తీలోని మహంకాళి ఆలయాలను ఆదివారం కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఆయనకు తీర్థ ప్రసాదాలు అందజేసి శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు శ్రావణమాసం ఎంతో పవిత్రమైందని,భక్తి శ్రద్ధలతో అమ్మవారిని పూజిస్తే మొక్కులు తీరుతాయన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు మాధవ్ సింగ్, ఉపాధ్యక్షులు ప్రభాకర్,జనరల్ సెక్రటరీ సంతోష్ కుమార్,జయలక్ష్మి గార్డెన్ అధినేత రాఘవ రెడ్డి,జితేందర్,మురళి, అంబేద్కర్నగర్,కిరణ్,కుమార్, రామారావు, విజయరావు, మహేందర్,అశోక్,రాజు తదితరులు పాల్గొన్నారు.

## మండల వ్యాప్తంగా నేడే నులిపురుగుల నివారణ దినోత్సవం

### పిల్లల తల్లిదండ్రులు లోకల్ లీడర్స్ సహకరించండి

**యాలాల్ ఆగస్టు 10 ప్రజా జ్యోతి** జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని ఈరోజు మండల వ్యాప్త ంగా ఉన్న అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని కళా శాలల్లో నిర్వహించడం జరుగుతుందని మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి రుబియా నాజ్ సి హెచ్ ఓ చంద్ర ప్రకాష్ తెలిపారు. మండల ంలో 1నుండి 19 ఏండ్ల వయసు ఉన్న వారు 21,263 మంది బాల బాలికలు ఉన్నారని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాల్లో చదువుతున్న విద్యార్థులు, ప్రాథమిక పాఠశాలల్లో, ప్రాథమికో న్నత పాఠశాలల్లో, ఉన్నత పాఠశా లల్లో, కళాశాలల్లో చదువు తున్న విద్యార్థిని విద్యార్థులకు, అలాగే స్కూళ్లకు వెళ్లని పిల్లలకు మరియు ప్రైవేట్ స్కూల్స్ లో కళాశాలల్లో చదువుతున్న విద్యార్థిని విద్యార్థు లకు నులిపురుగులను నిర్మూలించే ఆల్బెండ జోల్-400 మాత్రను మధ్యాహ్నం భోజనం చేసిన అరగంట తర్వాత వేయనున్నట్టు తెలిపారు.1 నుండి 2 ఏండ్ల పిల్లలకు సగం మాత్ర పొడిచేసి నీటి ద్వారా తీసుకోవాలని 3 నుండి 19 ఏండ్ల వయసు కలిగి ఉన్న పిల్లలకు 1మాత్ర నీటిద్వారా తీసుకోవాలని తెలిపారు. ఈ మాత్రలు అంగన్వాడీ కేంద్రాల్లో టీచర్స్, పాఠశాలల్లో కళాశాలల్లో ఉపాధ్యాయులు వేస్తారని వీరికి ఆశకార్యకర్తలు మరియు ఏఎన్ఎం సహకారం అందిస్తారని తెలిపారు.

ఈరోజు మాత్ర వేసుకోనివారికి తిరిగి 18 వ తేదీన వేయడం జరుగుతు ందని తెలిపారు. .నులి పురుగులు అపరిశుభ్రమైన చేతులగోళ్ళ ద్వారా కాళ్లగోళ్ళ ద్వారా మనం తినే ఆహారం ద్వారా కలుషితమైన నీటి ద్వారా శరీరంలోకి ప్రవేశిస్తాయి.

ఈ ఆల్బెండజోల్ - 400 మాత్ర వేసుకోకపోవడం వల్ల విద్యార్థుల్లో రక్తహీనత అలసట బుద్ధిమాంద్యాము శారీరకంగా మానసికంగా ఎదగక పోడవడం మొదలగు లక్షణాలు కనిపిస్తాయి.

ఈ మాత్ర వేయడం ద్వారా నులిపురుగుల నివారణతో పాటు పిల్లల్లో ఎదుగుదల చురుకుదనం చదువుపై ఏకాగ్రత రక్తహీనత నుండి విముక్తి కలుగును.

కావున ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి పిల్లల తల్లిదండ్రులు లోకల్ లీడర్స్ తమవంతు సహాయ సహకారాలు అందించాలని కోరడం జరిగింది.

## కొత్త పట్టా బుక్ లు వచ్చిన రైతులు రైతు బీమా కోసం దరఖాస్తు చేసుకోవాలి.

### మండల వ్యవసాయ అధికారి సూర్య ప్రకాష్.



**ధారూర్ ఆగస్ట్ 10(ప్రజా జ్యోతి )** ప్రభుత్వం ద్వారా కొత్త పట్టా పాస్ బుక్ లు పొందిన రైతులు రైతు బీమా కోసం వెంటనే వ్యవసాయ అధికారుల వద్ద దరఖాస్తులు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి సూర్య ప్రకాష్ తెలిపారు.రైతు బీమా కోసం ఇప్పటికే దరఖాస్తు చేసుకున్న రైతులు మార్పులు చేర్పుల కోసం ప్రభుత్వం 11,12,13, తేదీలలో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు అవకాశం కల్పించిందని.వివరాల నమోదు కోసం రైతులు దరఖాస్తు ఫారంతో పాటు ఆధార్ కార్డు,పట్టా పాసు బుక్ నామిని ఆధార్ కార్డు పత్రాలతో రైతు వేదికల్లో ఏఈఓ లను సంప్రదించాలని ఆయన సూచించారు.

## శ్రావణమాస బోనాల ఉత్సవాల్లో కంటోన్మెంట్ ఎమ్మెల్యే.



**కంటోన్మెంట్/సికింద్రాబాద్ ఆగస్టు 10 (ప్రజా జ్యోతి)** కంటోన్మెంట్ నియోజకవర్గంలోని 3వ వార్డు కారానా మహంకాళీ ఆలయం,ఉత్తరయ్య హట్స్ లోని నల్ల పోచమ్మ దేవాలయం,సేవాలాల్ తండ,కొమురయ్య హట్స్ లలోని నల్ల పోచమ్మ తల్లి,7వ వార్డు తిరుమలగిరిలోని గన్ రాక్ టీచర్స్ కాలనీ కనకదుర్గమ్మ,మడ్ ఫోర్డ్ మహంకాళీ దేవాలయాల్లో, కంటోన్మెంట్ క్వార్టర్స్ లోని ముత్యాలమ్మ తల్లి దేవాలయం ,దేవాలయాలలో ఆదివారం శ్రావణమాస బోనాలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ ఆదివారం ఆయా దేవాలయాలలోని అమ్మవార్లను దర్శించుకుని,దేవాలయాలలో నిర్వహించిన పూజా కార్యక్రమాల్లో ముఖ్య అతిధిగా హజరయ్యారు. నియోజక వర్గంలోని ప్రజలంతా అమ్మవార్ల అనుగ్రహంతో సుఖసంతోషాలు,ఆయురారోగ్యాలతో విరాజిల్లాలని ప్రార్థించినట్లు తెలిపారు.ఎమ్మెల్యే వెంట పలువురు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## మోడీ ప్రభుత్వ నిధులతోనే నిరంతర అభివృద్ధి

**రాష్ట్ర కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి మర్పల్లి అంజయ్య**



**యాచారం, ఆగస్టు 10 (ప్రజాజ్యోతి):** గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి చెందే సంకల్పంతో గ్రామాల అభివృద్ధికి మోడీ ప్రభుత్వం మరిన్ని అధిక నిధులు మంజూరు చేస్తుందని బిజెపి రాష్ట్ర కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి మర్పల్లి అంజయ్య యాదవ్ అన్నారు. మహా సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మండల బిజెపి అధ్యక్షులు జరుప్ల విజయ్ నాయక్ ఆధ్వర్యంలోతాడిపర్తి, కురుమిద్దలో ఇంటింటికి బిజెపి కార్యక్రమం నిర్వహించి ప్రజలకు కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నేతలు కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రచారం నిర్వహించారు. అంజయ్య యాదవ్ మాట్లాడుతూ.. దేశానికి పట్టుకొమ్మలు గ్రామాలేనని భావించి కేంద్రం మంజూరు చేస్తున్న నిధులతోనే గ్రామాల్లో అభివృద్ధి పనులు నిర్విరామంగా కొనసాగుతునాయన్నారు. ఎన్నికల్లో ఓట్లు వేయించుకొని గెలిచాక అన్ని హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ పార్టీ మాట తప్పిందని కాంగ్రెస్ పార్టీని నమ్మొద్దు అన్నారు. గ్రామాల మరింత అభివృద్ధికి స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామాల్లో బిజెపి జెండా ఎగరేసేలా సర్పంచ్, ఎంపీటీసీలను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మండల ఎన్నికల కన్వీనర్ మేకల యాదగిరిరెడ్డి, మాజీ మండల అధ్యక్షులు తాండ్ర రవీందర్, మాజీ సర్పంచ్ రాయకంటి విజయ్ కుమార్ తదితరులు ఉన్నారు.

# సమస్యల పరిష్కారం కోసమే...

# ..చలో ప్రజావాణి పాదయాత్ర



**పరిగి, ఆగస్టు 10 (ప్రజాజ్యోతి) :**గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ పరిపాలనలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి తెలుసుకొని వాటిని జిల్లా కేంద్రంలోని ప్రజావాణి కార్యక్రమాన్ని దృష్టికి తీసుకు వెళ్లేందుకు మహమ్మదాబాద్ మండల పరిధిలో చలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా దేశపల్లి చౌరస్తా నుండి ప్రారంభమై నంచర్ల మీదుగా, గాదిర్యాల గ్రామం గుండా చౌదర్పల్లి, మంగంపేట, ముకర్లబాద్ గ్రామాల మీదుగా మహమ్మదాబాద్ మండల కేంద్రానికి చేరుకొని కాంగ్రెస్ పాలనలో ప్రజలు పడుతున్న ఇబ్బందుల గురించి ఆయా గ్రామాల ప్రధాన చౌరస్తాలలో బిజెపి పార్టీ నాయకులు మాట్లాడారు. ఈ సందర్భంగా బిజెపి పరిగి అసెంబ్లీ ఇంచార్జ్ మారుతి కిరణ్ బూనేటి మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ పరిపాలనలో రైతుబంధు రాలేదు, రైతు బీమా లేదు, మహిళలకు 2500 రూపాయలు రాలేదు, విద్యార్థినిలకు స్కూటీలు ఇవ్వలేదు అని ఎద్దేవా చేశారు. అయితే ప్రస్తుతం గ్రామాలలో పరిపాలన అంతా కేవలం కేంద్రం నుంచి వచ్చే నిధులతో మాత్రమే నడుస్తుందని గ్రామాలలో సిసి రోడ్లు, డ్రైనేజీలు, ఉచిత రేషన్ బియ్యం, ఇందిరమ్మ ఇండ్లలో కూడా సగం కేంద్రం నిధులు ఉన్నాయన్నారు. అలాగే మండల పరిధిలో జోరుగా పనులు సాగుతున్న జాతీయ రహదారి కోసం 2100 కోట్ల నిధులు కేంద్రం ఇచ్చినట్లు తెలిపారు. కాంగ్రెస్ కు పరిపాలన చేతకావడం లేదని ఆరు గ్యారెంటీ ల పేరుతో అమలు చేతగాని 420 హామీలు ఇచ్చారు కానీ వాస్తవానికి వాటిని నెరవేర్చే శక్తి కాంగ్రెస్ పార్టీకి లేదన్నారు. ఇప్పటికైనా ప్రజలు వాస్తవాలు గ్రహించి వెంటనే దిద్దుబాటు చర్యగా బిజెపి పార్టీ అభ్యర్థులను స్థానిక సంస్థలలో గెలిపించి వారికి గట్టిగా బుద్ధి చెప్పాలి అన్నారు.

ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కరణం ప్రహ్లాద్ రావు, రాష్ట్ర నాయకులు ఏవి రాములు, జిల్లా ఉపాధ్యక్షులు కేశవులు, కమిటీ మెంబర్ కురవ కృష్ణ, మండల అధ్యక్షుడు మూస నర్సింహులు, పరిగి అసెంబ్లీ కన్వీనర్ నరసింహ బిజెపి సీనియర్ నాయకులు హరికృష్ణ, జాజుల అనిల్, బందయ్య, మండల అధ్యక్షులు గుండాల వెంకటేష్, శ్రీనివాస్, మల్లేష్, అనసూయ శ్యాంసుందర్, బిజెపి నాయకులు గాదె మైపాల్, రాఘవేందర్ రెడ్డి, నరసింహులు, జై వర్ధన్ రెడ్డి, కాశీనాథ్, బిజెపి సీనియర్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు



**శ్రీ సూర్యగిరి ఎల్లమ్మ బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను పరిశీలించిన**

**శ్రీ సూర్యగిరి ఎల్లమ్మ ఆలయ చైర్మన్ రెడ్డిగళ్ల రత్నం**

**ఆలయ ఈవో మోహన్ రావు**

**ఆదిభట్ల ఎస్ ఐ సత్యనారాయణ**



**మహేశ్వరం, ఆగస్టు 10,(ప్రజా జ్యోతి)**భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేస్తాం అని శ్రీ సూర్యగిరి ఎల్లమ్మ ఆలయ చైర్మన్ రెడ్డిగళ్ల రత్నం అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ మున్సిపల్ రావిరాల గ్రామంలో శ్రీ సూర్యగిరి ఎల్లమ్మ 42వ బ్రహ్మోత్సవాల సందర్భంగా మంగళవారం నాడు జరిగే బ్రహ్మోత్సవాలకు లక్షలాదిగా వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయడం జరుగుతుందని శ్రీ సూర్యగిరి ఎల్లమ్మ ఆలయ చైర్మన్ రెడ్డిగళ్ల రత్నం అన్నారు. అలాగే ఈవో మోహన్ రావు, ఆదిభట్ల ఎస్ ఐ సత్యనారాయణ తో కలిసి ఏర్పాట్లను పరిశీలించారు. బ్రహ్మోత్సవాలకు 300 మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయడం జరుగుతుందని ఈవో మోహన్ రావు తెలిపారు, ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది కాశీనాథ్, ఆలయ సిబ్బంది పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

## బండ్లగూడలో నిబంధనలు పాటించకుండా

# యదేచ్చగా సెల్లార్ల తవ్వకాలు







**డ్రైనేజీ పైప్ లైన్ అనుకుని సెల్లార్ పనులు**

**సెల్లార్ తవ్వుతుండగా డ్రైనేజీ పైప్ లైన్ ధ్వంసం**

**పైప్ లైన్ పగిలి డ్రైనేజీ మురికి నీటితో నిండిన సెల్లార్**

**పట్టించుకోని మున్సిపల్ అధికారులు, రెచ్చిపోతున్న బిల్డరు**

**అక్రమ సెల్లార్ లపై చర్యలు తీసుకోవాలంటున్న స్థానికులు**

రాజేంద్రనగర్, ఆగస్టు 10 (ప్రజా జ్యోతి) ఓ బిల్డర్ నిబంధనలకు విరుద్ధంగా ఎలాంటి సెట్ బ్యాక్ పాటించకుండా భారీగా సెల్లార్తో ఒకలు జరుపుతుండగా ఒక్కసారిగా డ్రైనేజీ పైప్ లైన్ పగిలి మురుగునీరు అంత సెల్లార్ లో నిండిపోయిన ఘటన బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కిస్మత్పూర్ ప్రాంతంలో చోటుచేసుకుంది.

రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం బండ్లగూడ జాకెట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిది .లోని కట్ట మైసమ్మ దేవాలయం ముందు ఉన్న ప్రాంతంలో ఓ బిల్డర్ హైరేంజ్ బిల్డింగ్ నిర్మాణం చేపట్టేందుకు నిబంధనలకు విరుద్ధంగా ఎలాంటి నిబంధనలు పాటించకుండా, కనీసం స్టేట్ బ్యాంక్ కూడా లేకుండా జెసిబి సాయంతో సెల్లార్ తవ్వకాలు జరుపుతుండగా ఒక్కసారిగా అక్కడ ఉన్న డ్రైనేజీ పైప్ లైన్ కు జెసిపి తగిలి పైపులైను పగిలి అందులోని డ్రైనేజీ నీరంతా బిల్డింగ్ నిర్మాణం కొరకు తీసిన సెల్లార్ గుంతలో పూర్తిగా నిండి పోయింది. దీంతో చుట్టుపక్కల ప్రాంతంలో ఉన్న కాలనీవాసులు ప్రజలకు మురుగు వాసనతో తీవ్ర ఆందోళనకు గురయ్యారు. మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో సుమారు 20 కాలనీల డ్రైనేజీ వాటర్ ప్రెస్టేజ్ విల్లాస్ నుండి ప్రారంభమై రాక్ చర్చ్, ఓంకార్ కాలనీ, సరస్వతి కాలనీ, దాత్రి కాలనీ, శ్రీనివాస ఎంక్లీవ్ తదితర కాలనీ నుండి డ్రైనేజీ నీళ్లు మొత్తం మూసి నదిలో కలవడానికి ఇరిగేషన్ అధికారులు చూపించిన నాలా గుండా ఈ డ్రైనేజీ పైప్ లైన్ కొన్ని ల క్రితం వేశారు. అయితే కొన్ని రోజులుగా కట్టమైసమ్మ ఆలయం ముందు బిల్డర్ హై రేంజ్ బిల్డింగ్ నిర్మించేందుకు పనులు ప్రారంభించారు. అందులో భాగంగా భారీ ఎత్తున సెలార్ తవ్వకాలు చేపట్టారు డ్రైనేజీ నీరు వెళ్తున్న పైప్లైన్ అంచుకు వరకు తవ్వకాలు చేపట్టడంతో జెసిపి ఒక్కసారిగా డ్రైనేజీ పైప్ లైన్ కు తగిలి పైప్లైన్ కు రంధ్రాలు పడడంతో డ్రైనేజీ నీరు భారీగా లీక్ అవుతుంది. భారీ పైప్ లైన్ ఉండడంతో నిబంధనలు పాటిస్తూ స్టేట్ బ్యాంక్ పాటిస్తూ తవ్వకాలు జరిపితే ఇది జరిగేది కాదన్నారు. బడా బిల్డర్ నిబంధనలకు విరుద్ధంగా తన ఇష్ట రాజ్యాంగ అడిగే వారు లేరనే ధీమాతో పైపులైన్ అంచు వరకు తవ్వకాలు చేపట్టడంతో పరిస్థితి అధ్వానంగా మారిందని స్థానికులు పెద్ద ఎత్తున ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పైపులైను కింది నుంచి కూడా మట్టి తొలగించారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇంత జరుగుతున్న ఇప్పటివరకు మున్సిపల్, అధికారులు ఇరిగేషన్ విభాగ అధికారులు కనీసం పట్టించుకున్న పాపను పోలేదు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు నిబంధనలకు విరుద్ధంగా తవ్వకాలు జరుపుతున్న సెలార్ పనుల నిలిపివేసి, బిల్డర్ పై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# మీర్పేట్ గణేష్ ఉత్సవ సమితి నూతన కమిటీ ఎన్నిక

**మీర్పేట్ కార్పొరేషన్ అధ్యక్షుడిగా చిల్లంపల్లి రాజశేఖర్**

**ప్రధాన కార్యదర్శులుగా గడ్డం జగన్, పల్లె జంగయ్య గౌడ్**





మహేశ్వరం, ఆగస్టు 10,(ప్రజా జ్యోతి)

మహేశ్వరం నియోజకవర్గం మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ సంజయ్ గణాటి మహేశ్వరం నియోజకవర్గం భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి కన్వీనర్ కీసర గోవర్ధన్ రెడ్డి కో కన్వీనర్ కోడూరు సోమేశ్వర్ ఆధ్వర్యంలో భాగ్య నగర్ గణేష్ ఉత్సవ సమితి మీర్పేట్ కార్పొరేషన్ నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది. భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి మీర్పేట్ కార్పొరేషన్ అధ్యక్షుడిగా చిల్లంపల్లి రాజశేఖర్ ప్రధాన కార్యదర్శులుగా గడ్డం జగన్, పల్లె జంగయ్య గౌడ్,ఏ బీమ్ రాజ్, అధ్యక్షులుగా పసునూరి బిక్షపతి చారి, కీసర హరినాథ్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా చప్పిడి జంగారెడ్డి వి గోపీనాథ్ చారి దిండు భూపేష్ గౌడ్, బి కాశీరామ్, యాదవ్ కీసర కృష్ణారెడ్డి,గాజుల మధు, ఉయ్యాల నవీన్ గౌడ్, కోశాధికారిగా ఎడ్ల మల్లేష్ ముదిరాజ్, కార్యదర్శులుగా, జటావత్ రవి నాయక్, సిద్ధల బాలప్ప ,ఏ గోపి యాదవ్, తీగల సాయినాథ్ రెడ్డి, జి కృష్ణారెడ్డి, బి నరసింహ యాదవ్, ఎస్ వేణుగోపాల్ రెడ్డి, బొజ్జ పరమేష్, డి,మల్లికార్జున్, ఎస్ ప్రసాద్ , శ్యాంసుందర్, కార్తీక్ సాగర్, భీమ్రాజ్ శంకర్, కుంభం వెంకటేష్ గౌడ్, ఎస్ రాంగోపాల్, భాస్కర్ ఏ అనిల్, నియమితు లైనారు.సంజయ్ మాట్లాడుతూ కార్పొరేషన్లు రాజకీయాలకతీతంగా హిందువుల పండుగ హిందువులందరూ ఐక్యమత్యంగా జరుపుకోవాలని ప్రతి ఒక్కరూ భక్తి శ్రద్ధతో పూజించిన వారికి ఆ విఘ్నేశ్వరుని ఆశీస్సులు ఉంటాయని మీర్పేట్ నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.


## 12న బి జె పి తిరంగ ర్యాలీ



ఘట్ కేసర్, ఆగస్ట్ 10 (ప్రజా జ్యోతి ) బి జె పి జిల్లా పార్టీ ఆదేశాల మేరకు ప్రతీ మున్సిఫల్, మండల్, మరియు కార్పొరేషన్ లలో హర్ ఘార్ తిరంగా కార్యక్రమాల్లో భాగంగా పోచారం లో మున్సిఫల్ అధ్యక్షులు నానా వత్ సురేష్ నాయక్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు, ఈ నెల 12న తీరంగ ర్యాలీ, స్వాతంత్ర్య సమర యోధుల స్థూపాలు, అమర వీరుల స్తుపాలు శుద్ధి చేసి వారికి అమర వీరుల కు నివాళులు అర్పించడం జరుగుతుందన్నారు, సమావేశానికి జాతీయ గిరిజన మోర్చా కార్య వర్గ సభ్యులు బిక్కు నాయక్, బాలేష్ మున్సిఫల్ ఉపాధ్యక్షు లు కనకా చారి, శ్రీనివాస్ కోన మల్లెష్,శంకర్, బండారు రవి, అనీల్ చారి, శ్రీనివాస్ రెడ్డి నజీర్ విజయ్ తదితరులు పాల్గొన్నారు,

## శిల్పారామములో సాంస్కృతిక భరతనాట్య ప్రదర్శనలు





శేరిలింగంపల్లి,ఆగస్టు 10 (ప్రజాజ్యోతి): శేరిలింగంపల్లి నియోజకవర్గం మాదాపూర్ శిల్పారామం లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా ఆదివారం భరతనాట్యం కూచిపూడి నృత్య ప్రదర్శనలు అలరించాయికూచిపూడి నుండి విచ్చేసిన కళాకారులు సురేష్ తన భరతనాట్య ప్రదర్శనలో పుష్పాంజలి,కృతి, దేవి కృతి,తోడయా మంగళం,భజన అంశాలను ప్రదర్శించి మెప్పించారు.కళానృత్యనికేతన్ గురువు బిందు మాధవి శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శనలో పంచమాతంగా ముఖ గణపతి,భజమానస,శ్యామల మీనాక్షి, భో శంభో,గరుడగమనా, జతిస్వరం, ఝేమ్ ఝేమ్ తనన, చక్కని తల్లికి,రామాయణ శబ్దం, అష్టలక్ష్మి, నమశ్శివాయతేయ్ ,మొదలైన అంశాలను శిఖర, కీర్తి, శాన్వి,అదితి, అనగా,భావన ధన్య మొదలైన కళాకారులు ఎనభై అయిదు మంది కళాకారులు నర్తించి మెప్పించారు.

## భక్తి శ్రద్ధలతో బోనాల పండగ

ఘట్ కేసర్, ఆగస్ట్ 10(ప్రజా జ్యోతి)

పోచారం మున్సిపల్ పరిధిలో ఆదివారం కోరేమూల ముత్యాలగూడ కాచివన్ సింగారం లో బోనాల పండగ ను ఘనంగా జరుపుకు న్నారు,ఆట పాట లతో డప్పు చప్పులతో యాప ఆకులతో మహిళలు బోనాలు ఎత్తుకొని శివాలు ఆడుతూ చిన్నలు పెద్దలు అందరూ బోనాలు ఘనంగా నిర్వహించారు, మాజీ ఎమ్మెల్యే మల్లారెడ్డి జగన్మోహన్ రెడ్డి మాజీ వైస్ చైర్మన్ నానావత్ నాయక్ తదితరు పాల్గొన్నారు,

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును పంపిణీ చేసిన మహేశ్వరం ఇంచార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి



**మహేశ్వరం, ఆగస్టు 10,(ప్రజా జ్యోతి)** మహేశ్వరం నియోజకవర్గం ఇన్చార్జ్ కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి సహకారంతో కందుకూరు గ్రామంలో సురసాని స్వాతి, మానుక భాగ్యమ్మ కి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కందుకూరు మండల మాజీ జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బొమ్మకూరి ప్రశాంత్ కుమార్ అమరేందర్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

## శ్రీ సూర్యగిరి ఎల్లమ్మ బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలి

**ఆలయ ప్రధాన అర్చకులు మీగడ మురళి**



**మహేశ్వరం, ఆగస్టు 10,(ప్రజా జ్యోతి)** శ్రీ సూర్యగిరి ఎల్లమ్మ బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని శ్రీ సూర్యగిరి ఎల్లమ్మ ఆలయ ప్రధాన అర్చకులు మీగడ మురళి కోరారు. ఈ సందర్భంగా మురళి మాట్లాడుతూ మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ మున్సిపల్ రావిరాల గ్రామంలో శ్రీ సూర్యగిరి ఎల్లమ్మ 42వ బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించడం జరుగుతుందని ఈ బ్రహ్మోత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని మురళి కోరారు. అమ్మవారు భక్తులకు కోరిన కోరికలు తీర్చే కొంగు బంగారం ప్రతి మంగళవారం లక్షల సంఖ్యలో భక్తులు అమ్మవారిని వచ్చే దర్శించుకుంటూ ఉంటారు. వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా అమ్మవారు కోరిన కోరికలు తీరుస్తూ ఉంటుందని వారు నమ్మకం నమ్మకంతో భక్తులు అధిక సంఖ్యలో అమ్మవారిని వచ్చి మొక్కలు తీర్చుకుంటూ దర్శించుకుంటూ ఉంటారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయ చైర్మన్ ఈవో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని ఆయన తెలిపారు.

# మాట తప్పిన కాంగ్రెస్ పై
# తాడోపేడో తేల్చుకుంటాం



**విహెచ్పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు కాళ్ల జంగయ్య**

**ఈ నెల 18న నియోజకవర్గ సన్నాహక సదస్సు**

**సదస్సుకు హాజరుకానున్న మందకృష్ణ మాదిగ**

**సదస్సుకు తండోపతండాలుగా కదలాలని పిలుపు**

**యాచారం, ఆగస్టు 10 (ప్రజాజ్యోతి):** కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 20 నెలలు అవుతున్న ఇప్పటికీ కొత్త పింఛన్ల ఊసే లేదని, మరోవైపు పింఛన్లు పెంచుతామని మాట తప్పిన కాంగ్రెస్ ప్రభుత్వంపై తాడో పేడో తేల్చుకునే సమయం ఆసన్నమైందని విహెచ్పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు కాళ్ల జంగయ్య అన్నారు. ఆదివారం కిషన్ పల్లిలో చేయూత పింఛన్దారులతో జంగయ్య సమావేశం నిర్వహించారు. పింఛన్లు పెంచుతామని ఎన్నికల్లో కాంగ్రెస్ హామీ ఇచ్చిందని హామీకి కట్టుబడి ఉండకపోవడం పింఛన్దారుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం చిన్నచూపు ప్రదర్శిస్తోందని అన్నారు. మాట తప్పిన కాంగ్రెస్ ప్రభుత్వంపై తాడోపేడో తేల్చుకోవడానికి సెప్టెంబర్ 3న చలో హైదరాబాద్ వికలాంగుల మహా గర్జన జరగనుందని మహా గర్జన జయప్రదానికై ఈ నెల 18న మండల కేంద్రంలో జరిగే నియోజకవర్గ సన్నాహక సదస్సుకు మందకృష్ణ మాదిగ రానున్నారని తెలిపారు. సన్నాహక సదస్సుకు పింఛను దారుల ఆంతా తండోప తండాలుగా తరలిరావాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు నాగార్జున శ్రీనివాస్ చారి, జిల్లా అధ్యక్షులు యాచారం జంగయ్య, మండల అధ్యక్షులు దేరంగుల ఈశ్వర్, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కంబాలపల్లి సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## అర్బన్ లివింగ్‌పై నగరవాసులు ఆసక్తి త్రిదస చైర్మన్ వంశీ




**శేరిలింగంపల్లి, ఆగస్టు 10 (ప్రజాజ్యోతి):** నగరంలో నివసిస్తున్న వారు తమ నివాసల పట్ల ఎంతో శ్రద్ధ తీసుకుంటున్నారని అర్బన్ లివింగ్‌పై ఆసక్తి కనబరుస్తున్నారని త్రిదస రియాల్టీ వెంచర్స్ చైర్మన్ వంశీ తెలిపారు.నల్లగండ్ల సమీపంలోని లక్ష్మీ విహార్ కాలనీలో రూపుదిద్దుకుంటున్న త్రిదస రైజ్ నివాస ప్రాజెక్ట్ బ్రోచర్‌ను ఆయన ఆదివారం బంజారాహిల్స్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో చాలా మంది సిటీ సెంటర్‌గా లేకపోయినా కూడా నగర శివారులో అయినా కూడా కనెక్టివిటీ,హాస్పిటల్స్, కాలేజీలు, మాల్స్‌కు దగ్గరగా నివాసాలు ఉండాలని కోరుకుంటున్నారని వారి అభిరుచికి తగ్గట్లుగా నే ప్రస్తుతం తమ నిర్మాణ శైలి,అక్కడి వసతులు ఉంటాయని ఆయన తెలిపారు.17 అంతస్తుల్లో ఉండే ఈ ప్రాజెక్ట్ 7 టవర్లు, 952 అపార్ట్‌మెంట్లతో నిర్మితమవుతున్నదని 2028 డిసెంబర్ వరకు వినియోగదారులకు వీటిని అందిస్తామని వెల్లడించారు. ప్రశాంతమైన వాతావరణంతో పాటు కాలుష్యరహితమైన ప్రాంతాలపట్ల నగరవాసులు ఎక్కువగా ఆసక్తి చూపిస్తున్నారని ఈ సందర్భంగా ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో త్రిదస ఎండి శివాజీ తదితరులు పాల్గొన్నారు.

## స్నేహంలోనే కాదు ఆపదలోను అండగా ఉంటాం మృతుని కుటుంబానికి తోటి స్నేహితుల ఆపన్న హస్తం

**మృతుని కుమార్తె పేరున రూ. 50 వేల ఫిక్స్డ్ డిపాజిట్**

**స్నేహితుల ఆదరణను ప్రశంసించిన గ్రామస్తులు**



**యాచారం, ఆగస్టు 10 (ప్రజాజ్యోతి):** హితం కోరేవాడే స్నేహితుడు. పదవ తరగతి వరకు తమతో కలిసి చదువుకుని అనారోగ్య పరిస్థితులతో మృతి చెందిన స్నేహితుని కుటుంబానికి స్నేహితులంతా అండగా నిలిచారు. స్నేహితుని మృతితో కుటుంబానికి సాయం అందించి స్నేహమంటే ఇదేనని నిరూపించుకున్నారు. స్నేహంలోనే కాదు ఆపదలోను చేయందిస్తామని భరోసా నిచ్చారు. చౌదర్పల్లికి చెందిన మారోజు సద్గుణ చారి ఇటీవల గుండె పోటుతో మరణించారు. తమతోపాటు పదవ తరగతి వరకు కలిసి చదువుకున్న స్నేహితుడు మృతి చెందాడని కలత చెందిన 2008 - 2009 ఎస్ఎస్సి బ్యాచ్ స్నేహితులంతా మృతుని కుటుంబాన్ని ఆదుకోవాలని సంకల్పిం చారు. దీంతో వారంతా కలసి పోగు చేసిన రూ. 50 వేలు మృతుని కుమార్తె పేరుమీద 15 ఏళ్ల వరకు ఫిక్స్డ్ డిపాజిట్ చేశారు. వారంతా ఆదివారం మృతుని కుటుంబాన్ని సందర్శించి ఓదార్చి డిపాజిట్ చేసిన రసీదును మృతుని భార్యకు అందజేశారు. మృతి చెందిన స్నేహితుని పట్ల తోటి స్నేహితులు చూపిన ఆదరణను గ్రామస్తులు ప్రశంసిస్తూ మెచ్చుకున్నారు. కుటుంబీకులు స్నేహితులకు కృతజ్ఞతలు తెలిపారు.

## చందానగర్ రైల్వే స్టేషన్ పార్కింగ్‌లో

# ప్రైవేట్ స్కూల్ బస్సులు

**శేరిలింగంపల్లి,ఆగస్టు 10 (ప్రజాజ్యోతి):** చందానగర్ మెట్రో రైల్వే స్టేషన్ వద్ద చైతన్య ప్రైవేట్ స్కూల్ బస్సులకు పార్కింగ్ సౌకర్యం కల్పిస్తున్న రైల్వే స్టేషన్ పార్కింగ్ గుత్తేదారు ప్రయాణికుల సౌకర్యార్థమై చందానగర్ హుడా కాలనీ లోని రైల్వేస్టేషన్ వద్ద పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేసిన రైల్వే డిపార్ట్మెంట్ ఇట్టి పార్కింగ్ స్థలాలకు టెండర్లు పిలిచి ఎవరైతే నిత్యము రైలులో ప్రయాణం చేస్తారో వారి వాహనములు నిలుపు కొనుట కొరకు పార్కింగ్ స్థలం ఉన్నది కానీ ఇక్కడ పార్కింగ్ కాంట్రాక్టు టెండర్ దక్కించుకున్న గుత్తేదారు ప్రైవేటు స్కూలు బస్సులు నెలకు కిరాయికు ఇట్టి స్థలాన్ని ఇచ్చినాడు ఇది ఎంతవరకు సబబు అని నిరంతరం ప్రజల కోసం పరితపించే మిద్దెల మల్లారెడ్డి ప్రశ్నిస్తున్నాడు ఇట్టి బస్సుల వలన మా హుడా కాలనీ వాసులు చాలా ఇబ్బంది పడుతున్నారు మరియు ప్రయాణికులు వారి వాహనములను నిలుపుదామంటే అక్కడ స్థలము లేకుండా పోతుంది ఒక్కొక్క బస్సుకు రోజుకు 200 ల చొప్పున నెలకు 6000 రూపాయలు కిరాయి తీసుకుంటూ జేబులు నింపుకుంటున్న గుత్తే దారు ప్రైవేటు స్కూలు చైతన్య స్కూల్ వారి బస్సులకు వారు వారి స్కూల్ వద్ద పార్కింగ్ స్థలం లేనప్పుడు స్కూలు సమీపంలో ఎక్కడైనా స్థలాన్ని తీసుకోవాలి కానీ ఇలా రైల్వే స్టేషన్ కు సంబంధించిన పార్కింగ్లో పెట్టడం ఎంతవరకు సమంజసం ఇట్టి అన్యాయాన్ని పట్టించుకునే నాధుడే లేడా ప్రజలు పడుతున్న ఇబ్బందులను



చూసి చలించిపోయిన మిద్దెల మల్లారెడ్డి పత్రికల ద్వారా సంబంధిత అధికారులను అడుగుతున్నాడు ప్రశ్నిస్తున్నాడు కావున వెంటనే సంబంధిత అధికారులు పరిశీలించి ఇట్టి కాంట్రాక్టు పైన చర్య తీసుకుని ప్రజలకు న్యాయం చేయగలరనిఆయన కోరారు. బస్సుల బారి నుండి మా హుడాకాలనీ ని రక్షించగలరని అధికారులను కోరుతున్నాను లేనియెడల




న్యాయపరమైన చర్యలు తీసుకునేలా ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేస్తూ న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తానని మిద్దెల మల్లారెడ్డి తెలిపారు.

# నిబంధనలు గాలికి కుటుంబమంతా బైక్ పైకి

**అబ్దుల్లాపూర్ మెట్టు ఆగస్టు 10 (ప్రజా జ్యోతి)**

విజయవాడ జాతీయ రహదారి హయత్ నగర్ లో ఓ కుటుంబం ద్విచక్ర వాహనంపై ప్రమాదకరంగా ప్రయాణం చేస్తూ ప్రజా జ్యోతి రిపోర్టర్ కెమెరా కంటికి చిక్కింది. శనివారం రాఖీ పౌర్ణమి పండుగ సందర్భంగా నగరం నుంచి భారీ సంఖ్యలో ప్రజలు తమ స్వగ్రామాలకు వెలుతుండడంతో వనస్థలిపురం నుండి హయత్ నగర్ వరకు భారీగా వాహనాల రాకపోకలు స్తంభించాయి. దీంతో భారీగా ట్రాఫిక్ జాం ఏర్పడింది. సందిట్లో సడే మియా అనే చందంగా ఓ వ్యక్తి తన ద్విచక్ర వాహనంపై ఇద్దరు మహిళలను నలుగురు చిన్నారులను మొత్తం ఆరుగురిని కూర్చోబెట్టుకొని ట్రాఫిక్ జామ్ లో హయత్ నగర్ నుండి చౌటుప్పల్ వైపు రయ్ మంటూ ప్రయాణం



సాగిస్తున్నాడు.వెనుక కూర్చున్న మహిళ ఒక బుడతడిని చేత్తో పట్టుకొని ఉండగా ఆ బుడతడు కిందికి జారుతున్నట్లుగా కనిపిస్తుంది, వెనుక కూర్చున్న మరో మహిళ ఒక చిన్నారిని పట్టుకొని దానికి తోడు బ్యాగ్ చేత్తో పట్టుకొని బైక్ చివరి అంచులో ప్రమాదకరంగా కూర్చుంది.బైక్ నడుపుతున్న వ్యక్తి ముందు భాగంలో ఇద్దరు చిన్నారులు కూర్చొని ఉండగా కనీసం బైక్ స్టీరింగ్ ఫ్రీగా కదల్చడానికి వీలు లేకుండా ఉంది. బైక్ నడుపుతున్న వ్యక్తి కనీసం ట్రాఫిక్ నిబంధనలు పాటించి తన ప్రాణ రక్షణకు హెల్మెట్ ధరించాలన్న కనీస అవగాహన లేకుండా ఇలా జాతీయ రహదారిపై ట్రాఫిక్ జామ్ లో ప్రయాణం సాగిస్తున్నాడు.ఏదైనా అనుకోని ప్రమాదం చోటు చేసుకుంటే వీరు భారీ మూల్యం చెల్లించుకోక తప్పదు.

## కుటుంబ వ్యవస్థకు

# రక్షాబంధన్ ప్రతీక

**ఆస్తులు కాదు ఆత్మీయత ముఖ్యం**

**మహేశ్వరం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి**

**మహేశ్వరం, ఆగస్టు 10,(ప్రజా జ్యోతి)** అన్నా చెల్లెలు అక్కా తమ్ముడి రక్తబంధం, అనుబంధాలకు గుర్తుగా రాఖీ పండుగను జరుపుకుంటామని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. తుక్కుగూడ కాంగ్రెస్ కార్యాలయంలో పలువురు మహిళలు కిచ్చెన్నను కలిసి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాఖీ కట్టిన చెల్లెమ్మలను ఆశీర్వాదించారు. భవిష్యత్ లో రాజకీయ పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. మహిళా సోదరీమణులకు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి గారు ఆర్థిక, సామాజిక అవకాశాలు, సాధికారత సాధించేందుకు కృషి చేస్తున్నారని కేఎల్ఆర్ కొనియాడారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మహిళా నాయకురాళ్లు పాల్గొన్నారు.

